

మంచిర్యాల జిల్లాలో ఉన్న గురుకుల విద్యాలయాలు, వసతిగృహాలు సమస్యలకు నిలయంగా మారాయి. కిటికీలకు రెక్కలు ఊడిపోయి విద్యార్థులు చలికి వణుకుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదు. బాత్‌రూం డోర్లు విరిగిపోయి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. తాగునీటికి శుద్ధ జలంలేక అనారోగ్యాల భారిన పడుతున్నారు. గీజర్లు చెడిపోయి చన్నీటి స్నానాలు చేయలేక చలికి వణుకుతున్నారు. జిల్లాలోని గురుకులాలు, సంక్షేమ వసతిగృహాల స్థితిగతులపై 'ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్' శుక్రవారం రాత్రి హాస్టల్ విజిట్ చేపట్టింది. ఈ విజిట్‌లో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు, స్థితిగతులు వెలుగులోకి వచ్చాయి.



కోటపల్లిలో శిథిలావస్థకు చేరిన ఎస్సీ బాలుర వసతి గృహం

సమస్యల లోగిళ్లు

మంచిర్యాల, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఎనిమిది బీసీ, తొమ్మిది ఎస్సీ, మూడు మైనార్టీ, 18 గిరిజన గురుకులాలు ఉన్నాయి. మొత్తం 38 గురుకులాల్లో 9 గురుకులాలు అద్దె భవనాల్లోనే ఉన్నాయి. ఒక బీసీ, నాలుగు ఎస్సీ గురుకులాలను సొంత భవనాల్లో నిర్వహిస్తున్నారు. 12 బీసీ గురుకులాల్లో 1,823 విద్యార్థులు, మూడు మైనార్టీల్లో 1,214 మంది, తొమ్మిది ఎస్సీ గురుకులాలో 2,380 మంది, గిరిజన గురుకులంలో 2,680 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తు న్నారు. ఓవైపు చలి తీవ్రత రోజురోజుకు అధికమవుతున్న ప్పటికీ ఇంకా చాలా గురుకులాల్లో విద్యార్థులకు దుప్పట్లను పంపిణీ చేయక పోవడంతో చలితో ఇబ్బందులు పడుతున్నారు. కొంత మంది విద్యార్థులు ఇళ్ల నుంచి దుప్పట్లు తెచ్చుకుంటున్నారు. చలి తీవ్రత తట్టుకోలేక జలుబు, జ్వరం వంటి అనారోగ్యాలకు గురవు తున్నారు. స్నానానికి వేడి నీటి సౌకర్యం ఉన్నప్పటికీ హీటర్లు పని చేయక చలికి గజగజ వణుకుతున్నారు. భోజనంలోనూ నాణ్యత కొరవడిందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వసతిగృహాల్లో అవస్థల వ్యథ

- బెడ్ షీట్లు అందక విద్యార్థుల ఇక్కట్లు
- చలికి వణికిపోతున్నా పట్టించుకోని అధికారులు
- విరిగిన కిటికీలు, పగిలిన తలుపులు
- వానొస్తే గదుల్లోకి నీళ్లు
- బాత్‌రూంలకు తలుపులు లేక ఇబ్బందులు
- వసతి గృహాల్లో చన్నీటి స్నానాలే దిక్కు
- అద్దె భవనాల్లో అరకొర వసతులు



శిథిలావస్థలో బెల్లంపల్లి బాలుర వసతి గృహం

'శిథిల' గృహం

ఈ చిత్రంలో కనిపిస్తున్న బెల్లంపల్లి పట్టణం లోని బాలుర వసతి గృహం. కొన్ని దశాబ్దాల క్రితం నిర్మించడంతో శిథిలావస్థకు చేరుకుంది. స్లాబులోని ఇనుప చువ్వలు బయటకు వచ్చి వర్షా కాలంలో ఉరుస్తోంది. గోడలు పగుళ్లు తేలి ఉన్నాయి. ఈ వసతి గృహంలో సుమారు 70 మందికి పైగా విద్యార్థులు ఉంటున్నారు. ఈ భవనం ఎప్పుడు కూలుతుందోనని విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. సోలార్ వాటర్ హీటర్ చెడిపోయి ఉండడంతో విద్యార్థులు చల్లని నీటితో స్నానం చేస్తున్నారు. ఆర్వో ప్లాంటు చెడిపోవడంతో విద్యార్థులు బోరు నీరు తాగుతున్నారు.

7లో


కోటపల్లిలో ఆరుబయట ట్యాంకు వద్ద స్నానాలు చేస్తున్న విద్యార్థులు

ఆరుబయటే స్నానం

కోటపల్లి, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): కోటపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో 120 మంది విద్యార్థులకు సరి పడా బాత్‌రూంలు లేక పోవడంతో ఆరు బయటే స్నానాలు చేస్తున్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా గదులు లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారు. ఈ వసతి గృహంలో 120 మంది విద్యార్థులు ఉండగా కేవలం ఐదు గదులు మాత్రమే ఉన్నాయి. ఒక్కో గదిలో 20 నుంచి 25 మంది విద్యార్థులు ఉండాల్సిన పరస్థితి ఉంది. మరుగుదొడ్లు నాలుగు, స్నానపు గదులు నాలుగు మాత్రమే ఉండడం, ఇందులో రెండు మరుగుదొడ్లు వినియోగంలో లేవు. దీంతో విద్యార్థులు సమీపం లోని అటవీ ప్రాంతానికి బహిర్భూమికి వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. పాత మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కామన్ మెనూ ఇక్కడ ఇంకా అమలు కావడం లేదు.


కోటపల్లిలో భోజనం చేస్తున్న విద్యార్థులు

శ్రీరాంపూర్ ఏరియాలో లక్ష్యం మేరకు

బొగ్గు ఉత్పత్తికి చర్యలు

సూర్యనారాయణ, జీఎం, శ్రీరాంపూర్ ఏరియా



శ్రీరాంపూర్, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): శ్రీరాంపూర్ ఏరియాలో లక్ష్యం మేరకు బొగ్గు ఉత్పత్తి సాధించేందుకు చర్యలు కుంటున్నామని జీఎం సూర్యనారయణ అన్నారు. శనివారం 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు విషయాలు వెల్లడించారు.

ఆంధ్రజ్యోతి : ఆర్థిక సంవత్సరం ముగింపునకు 100 రోజులే మిగిలి ఉంది. నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాన్ని ఎలా సాధిస్తారు.?

జీఎం: భూగర్భ గనుల్లో ఉత్పత్తి కొనసాగుతోంది. ప్రస్తుతం శ్రీరాంపూర్ ఓసీపీ నుంచి ఎక్కువ బొగ్గును వెలికి తీసేందుకు కృషి చేస్తున్నాం. ఇందారం ఓసీపీలో సైతం నూతన యంత్రాలు రావడం వల్ల బొగ్గు ఉత్పత్తి కొనసాగుతోంది. తద్వారా లక్ష్యాన్ని సాధిస్తాం.

ఆంధ్రజ్యోతి : రక్షణ పక్షోత్సవాల ద్వారా కార్మికులకు ఎలా అవగాహన కల్పిస్తున్నారు?

జీఎం: ఎస్‌ఓఎం, ఎస్‌ఓపీ గురించి తెలియజేస్తున్నాం. వ్యక్తిగత రక్షణ పరికరాలు ధరించాలని, పని ప్రదేశాల్లో ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండాలని, రక్షణ విషయంలో అధికారుల ఆదేశాలు పాటించాలని సూచిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : డిపార్ట్‌మెంటల్ సమావేశాల ద్వారా కార్మికులకు ఏం చెబుతున్నారు.?

జీఎం: సింగరేణి సంస్థ ఆర్థిక స్థితిగతులు, యంత్రాల వినియోగం, ఉత్పత్తి, ఉత్పాదకత, రక్షణ, బొగ్గు నాణ్యత, కార్మికుల బాధ్యత, కార్మికుల సంక్షేమం గురించి తెలియజేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : ఓసీపీలలో ఓబీ వెలికితీతలో వెనకపడ్డారు కదా. ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.?

జీఎం: వర్షాల ప్రభావంతో గతంలో ఓబీ వెలికితీత తగ్గింది. ప్రస్తుతం అలాంటి సమస్య లేదు. కాంట్రాక్టర్ల ద్వారా ఎక్కువ ఓబీ తీసేలా చర్యలు చేపట్టాం. ఇప్పుడు బొగ్గు ఉత్పత్తి, రవాణా పెరిగింది.

ఆంధ్రజ్యోతి : కార్మికుల గైర్హాజరు బొగ్గు ఉత్పత్తిపై ప్రభావం చూపుతోంది. దీనిని ఎలా అధిగమిస్తున్నారు ?

జీఎం: గైర్హాజరవుతున్న ఉద్యోగులకు వ్యక్తిగతంగా, వారి కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ చేస్తున్నాం. చాలా మందిలో అవగాహన వచ్చింది. ఇప్పుడు విధులకు హాజరవుతున్నారు. బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధనలో ఎలాంటి సమస్య లేదు.

కొనసాగుతున్న ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మె


కలెక్టరేట్ ఎదుట భోజనాలు చేస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులు

నస్పూర్, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): నస్పూర్‌లోని కలెక్టరేట్ ఎదుట సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు చేస్తున్న సమ్మె శనివారం నాటికి 12వ రోజుకు చేరుకుంది. కలెక్టరేట్ ఎదుట వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించి నడి రోడ్డుపై కూర్చుండి భోజనం చేస్తూ నిరసన తెలిపారు. శిబిరాన్ని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోలు సత్యనారాయణ, టీఎన్‌జీవోస్ అధ్యక్షుడు శ్రీహరి, అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీపతి బాపురావు, పంచాయితీ ఆపరేటర్స్ జిల్లా అధ్యక్షుడు నాగేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అభినవ్, సత్యనారాయణ, బెల్లంపల్లి స్కూల్ కాంప్లెక్ హెడ్ మాస్టర్లు మహేశ్వర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు అజీజ్, ఉపేందర్, రాజేంద్ర పాణి, విష్ణువర్ధన్, సత్యనారాయణరెడ్డిలు సందర్శించి మద్దతు తెలిపారు.

వెంటాడుతున్న పులి భయం

- శనివారం మాలినిలో ఎద్దుపై దాడి
- మాలిని అటవీప్రాంతంలో పులి అడుగుల గుర్తింపు
- అటవీప్రాంతానికి చేరుకున్న జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్‌కుమార్ టిబ్రేవాల్



6

ఆన్‌లైన్ పార్ట్‌టైమ్ జాబ్‌లు, ట్రేడింగ్ పేరుతో మోసం

- మంచిర్యాలలో గృహిణి నుంచి

రూ. 31.6 లక్షలు కాజేసిన సైబర్ నేరగాళ్లు

6

వన్యప్రాణుల ద్వారా నష్టపోయిన వారికి పరిహారం పెంచుతూ ఉత్తర్వులు

6

ఘనంగా ప్రపంచ ధ్యాన దినోత్సవం


గుడిపేట బెటాలియన్‌లో ధ్యానం చేస్తున్న అధికారులు, సిబ్బంది

హాజీపూర్, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుడిపేటలోని 13వ బెటాలియన్‌లో శనివారం ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని కమాండెంట్ వెంకటరాములు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్‌లు నాగేశ్వర్‌రావు, కాళిదాసు, అధికారులు, సిబ్బంది,ట్రైనీ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

గర్మిళ్ల: పట్టణంలోని బాలికల పాఠశాలలో శనివారం వరల్డ్ మెడిటేషన్ డేను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో యోగా, ధ్యానం చేయించారు. ధ్యానం చేయడం ద్వారా మనసు ప్రశాంతంగా ఉంటుందని యోగా డీపీఎం రవీందర్‌నాయక్, యోగా టీచర్ సుధాకర్‌లు తెలిపారు. పట్టణంలోని హైటెక్ సిటీ వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెడిటేషన్ డే నిర్వహించారు.

రాష్ట్ర స్థాయిలో పోటీల్లో రాణించాలి

మంచిర్యాల కలెక్టరేట్, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): జిల్లా స్థాయిలో సీఎం కప్ పోటీలు ముగిసినందున ఎంపికైన వారు రాష్ట్ర స్థాయిలో పోటీల్లో రాణించాలని కలెక్టర్ కుమార్‌దీపక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల ముగింపు కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. కార్యక్రమంలో గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ తిరుపతి, జిల్లా యువజన క్రీడా అధికారి కీర్తి రాజేశ్వర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులు దృష్టి సారించాలి

దండేపల్లి, డిసెంబరు21(ఆంధ్రజ్యోతి): పిల్లల చదువుపై తల్లిదండ్రులు దృష్టి సారించాలని జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య అన్నారు. శనివారం దండేపల్లి మండలం వెల్గనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం పాఠశాలలోని నిర్వహించిన ఆహార మేళా ప్రదర్శనను జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య తిలకించారు. అనంతరం పాఠశాలకు క్రమం తప్పకుండా వస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారి చౌదరి, సత్యనారాయణమూర్తి, శ్రీనివాస్, పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గన్నారు.

గణితంపై విద్యార్థులు ఆందోళన చెందొద్దు

దండేపల్లి, డిసెంబరు21(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు గణితం అంటే భయం వీడాలని జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి శ్రీనివాస్, క్వాలిటీ కోఆర్డినేటర్ సత్యనారాయణమూర్తి అన్నారు. శ్రీని వాస రామానుజన్ జయంతి పురస్కరించుకొని గుడిరేవు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీ వంగ విష్ణువర్ధన్, పన్నాల సంతోష్ సహకారంతో ఏర్పాటు చేసిన గణిత ప్రయోగశాలను శనివారం ప్రారంభించారు.

కోటపల్లి: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, కళాశాల, సిర్సా ఉన్నత పాఠశాలలో శనివారం శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు హరికృష్ణ, సంపత్, సురేష్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిర్సా ఉన్నత హెచ్‌ఎం రంజిత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జన్నారం: మండలంలోని పాఠశాలల్లో శనివారం గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు గణిత ప్రదర్శనలు ప్రదర్శించారు. వివేకానంద పాఠశాలలో విద్యార్థులు రామానుజం నంబర్ 1,729 ఆకారంలో కూర్చుని ప్రదర్శన నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెన్నూరు: మండలంలోని కిష్టంపేట గ్రామంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పట్వర్ధన్, అధ్యాపకులు శ్రీనివఆస్, ముకుంద్‌సర్వర్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

మందమర్రిరూరల్: ఆదర్శ పాఠశాలలో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు గణిత శాస్త్ర గుర్తులతో రంగ వల్లులు వేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జీ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

బెల్లంపల్లిరూరల్ : బెల్లంపల్లిలోని సాంఘిక సంక్షేమ గురుకుల కాసిపేట పాఠశాల, కళాశాలలో శ్రీనివాసరామానుజన్ జయంతి సందర్భంగా గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఊటూరి సంతోష్‌కుమార్, జేవీపీ ప్రియాంక, గణిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కాసిపేట: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో జాతీయ గణిత దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్, గణిత ఉపాధ్యాయుల తదితరులు పాల్గొన్నారు.

దీక్ష పోస్టర్ల ఆవిష్కరణ

కాసిపేట, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): దేవాపూర్ ఓరియంట్ సిమెంటు కంపెనీలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఓరియంట్ సిమెంట్ కంపెనీ గేటు ముందు చేపట్టే ఒక్కరోజు దీక్ష పోస్టర్లను శనివారం కార్మిక సంఘాల నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా తత్ర భీంరావు మాట్లాడుతూ ఓరియంట్ సిమెంట్ కంపెనీ సీకే బిర్లా యాజమాన్యం కంపెనీని ఆదాని గ్రూపుకు అమ్మకం చేస్తున్న క్రమంలో స్థానిక ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. 4వ ప్లాంట్ విస్తరణలో భాగంగా 4 వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామనికంపెనీ హామీ ఇచ్చిందని, కానీ నేటికి ఇది కార్యరూపం దాల్చలేదన్నారు. చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలని, స్థానికంగా ఉచిత విద్యుత్, తాగునీరు అందించాలన్నారు. సమస్యలను పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ఆధ్వర్యంలో ఓరియంట్ కంపెనీ గేటు ముందు ఒక్క రోజు దీక్షలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమ్ముల బాపు, శ్రీనివాస్, కనకరాజు, రాజిరెడ్డి, కిష్టయ్య, సతీష్‌రెడ్డి, భూమయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఫుడ్ ఫెస్టివల్ వేడుకలు


దండేపల్లిలో పౌష్టికాహార మేళా నిర్వహిస్తున్న విద్యార్థులు

దండేపల్లి, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): దండేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, వెల్గనూర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలోని శనివారం విద్యార్థులు నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ వేడుకలు ఆకట్టుకున్నాయి, విద్యార్థులంతా తమ ఇళ్ల వద్ద వివిధ రకాల పౌష్టికాహార వంటలు తీసుకొని వచ్చి పాఠశాలోని ఫుడ్ ఫెస్టవల్ వేడుకలో ప్రదర్శించారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, విజయలక్ష్మి ముఖ్య అతిథిగా హజరై ఫుడ్ ఫెస్టివల్ వేడుకలను తిలకిం చారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి భోజనం చేశారు.

చెన్నూరు: పొక్కూరులోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో శనివారం తెలంగాణ ఆహారోత్సవాన్ని, పోషకుల సమావేశాన్ని నిర్వహించారు. హెచ్‌ఎం దత్తకుమార్ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల పోషణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. హెచ్‌ఎం కుమార్తె పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక వంటకాలను తయారు చేయించారు. కార్యక్ర మంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వెంటాడుతున్న పులి భయం

- శనివారం మాలినిలో ఎద్దుపై దాడి
- మాలిని అటవీప్రాంతంలో పులి అడుగుల గుర్తింపు
- పులి తిరిగిన ప్రాంతాన్ని పరిశీలించిన జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్‌కుమార్ టిబ్రేవాల్



పులి తిరిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న అటవీ శాఖ అధికారులు

సిర్పూరు(టి), డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): సిర్పూరు(టి) అటవీప్రాంతంలోని మాలిని, పుసిగూడ, రావన్‌పల్లి దట్టమైన అటవీప్రాంతంలో పులి సంచరిస్తోంది. మాలిని గ్రామానికి చెందిన రైతుకు సంబంధించి ఎద్దుపై శనివారం దాడిచేసి గాయపర్చింది. ఈ సంఘటనతో అంతా భయం భ్రాంతులకు గురవుతున్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక భయపడుతున్నారు. మహారాష్ట్రనుంచి సిర్పూరు(టి) అటవీప్రాంతానికి కారిడార్ ఉండటంతో పులులు పునరుత్పత్తి కోసం ఇక్కడికి వస్తున్నాయి. ఈక్రమంలో పశువులపై దాడులు చేస్తుండటంతో రైతులు భయ భ్రాంతులకు గురవుతున్నారు. నాలుగురోజుల క్రితం కూడా సిర్పూరు(టి) సమీపంలోని మాకొడి రైల్వేట్రాక్ వద్ద పులి సంచరించటంతో ప్రజలు భయపడుతున్నారు. అటవీశాఖ అధికారులు పులి అడుగులను గుర్తించారు. పులిఉన్నట్టు నిర్ధారించారు.



పులి దాడిలో గాయపడిన ఎద్దు

● ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్‌కుమార్ టిబ్రేవాల్

పులిపట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్‌కుమార్ టిబ్రేవాల్ తెలిపారు. శనివారం సిర్పూరు రేంజ్ పరిధిలోని మాలిని, మెట్‌పల్లి, రావన్‌పల్లి, పుసిగూడ అటవీప్రాంతంలో పులి అన్వేషణ కోసం ఏర్పాటు చేసిన సిబ్బందితో మాట్లాడారు. పులి పాద ముద్రలను గుర్తించినట్టు తెలిపారు. ఈ ప్రాంతంలోనే పులి తిరుగుతున్నట్టు వివరించారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. పశువుల కాపరులు, రైతులు అటవీ ప్రాంతంలోకి వెళ్లవద్దన్నారు. పులిపై సమాచారం ఉంటే వెంటనే అటవీశాఖ అధికారులకు అందించాలన్నారు. సిబ్బంది అందుబాటులో ఉంటున్నట్టు తెలిపారు. పత్తి ఏరేందుకు వెళ్లిన కూలీలు తప్పకుండా మాస్కులు ధరించాలన్నారు. ఆయన వెంట కాగజ్‌నగర్ ఎఫ్‌డీవో వినయ్ కుమార్ సాహు, సిర్పూరు(టి) ఫారెస్టురేంజ్ అధికారి ఇక్బాల్ హుస్సేన్, డిప్యూటీరేంజ్ అధికారిచారి, బీట్ అధికారి వెంకట్ రెడ్డి తదితరులున్నారు.

ఆన్‌లైన్ పార్ట్‌టైమ్ జాబ్‌లు.. ట్రేడింగ్ పేరుతో మోసం

- మంచిర్యాలలో గృహిణిని నుంచి రూ.31.6లక్షలు కాజేసిన సైబర్ నేరస్థులు

- కమీషన్లకు అకౌంట్లు అద్దెకు ఇచ్చిన వ్యక్తి అరెస్ట్

కోల్‌సిటీ/మంచిర్యాల కలెక్టరేట్, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): మంచిర్యాలకు చెందిన ఒక గృహిణి ఆన్‌లైన్ పార్ట్‌టైమ్ జాబ్‌లు, ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరుతో సైబర్‌నేరగాళ్లు మోసగించి రూ.31.6లక్షలు కాజేశారు. ఈ ఏడాది అక్టోబరు 11న బాధితురాలు రామగుండం సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా డీఎస్పీ వెంకటరమణ ఆధ్వర్యంలో విచారణ జరిపిన పోలీసులు నిందితుడు మహ్మద్ ఆవాజ్(21)ను శనివారం అరెస్టు చేశారు. మంచిర్యాలకు చెందిన ఒక గృహిణిని ఆన్‌లైన్ ట్రేడింగ్, పార్ట్‌టైమ్ జాబ్‌ల పేర సైబర్ నేరస్థులు నమ్మించారు. ట్రేడింగ్‌లో లక్షలు వస్తాయని చెప్పడంతో సైబర్ నేరస్థులు చెప్పిన అకౌంట్‌లో డబ్బులు వేసుకుంటూ వెళ్లింది. అలా రూ.31,60,900 అకౌంట్‌లో వేసింది. తరువాత మోసపోయినట్టు గుర్తించి అక్టోబరు 21న రామగుండం పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన సైబర్ క్రైమ్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో, డీఎస్పీ వెంకటరమణ, ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి, సిబ్బంది కుమార్ ఆధ్వర్యంలో విచారణ జరిపారు. డబ్బులు డ్రా అయిన అకౌంట్ ఆధారంగా విచారణ జరుపగా హైదరాబాద్ మలక్‌పేటలో నిందితుడు మహ్మద్ ఆవాజ్(21)ని పట్టుకున్నారు. అతడు ఏసీ టెక్నీషియన్‌గా, ఫుడ్ డెలివరీ బాయ్‌గా పని చేస్తున్నాడు. తాను కేవలం అకౌంట్లు తన పేర తెరిచి ఇలియాజ్ అనే వ్యక్తికి ఇస్తానని, వారు సైబర్ నేరానికి పాల్పడి తన అకౌంట్‌లో డబ్బులు వేస్తారని, అలా తన అకౌంట్‌లో డబ్బులు పడినందుకు రూ.300కమీషన్ ఇస్తారని తెలిపారు. తాను అలా మూడు అకౌంట్లు ఓపెన్ చేసి సైబర్ నేరస్థులకు ఇచ్చినట్టు పోలీసు విచారణలో తెలిపాడని, అతడిని అరెస్టు చేసినట్టు డీఎస్పీ తెలిపారు. సైబర్ క్రైమ్ డీఎస్పీ వెంకటరమణ మాట్లాడుతూ సులభంగా డబ్బులు వస్తాయనే ఆశతో తమ పేర బ్యాంకు అకౌంట్లు, సిమ్‌లు తీసి ఎవరికి ఇవ్వవద్దని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

మందమర్రిటౌన్, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని రాష్ట్రీయ రహదారి మహా రెస్టారెంట్ రోడ్డు వద్ద శనివారం రాత్రి ద్విచక్రవాహనం ఢీకొన్న ప్రమాదంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలోని చున్నంబట్టీవాడకు చెందిన మహాత్మ సంతోష్(33) అనే యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. బెల్లంపల్లి మండలంలోని చిన్నబూదకు చెందిన శేఖర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్ఐ రాజశేఖర్ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయాలైన వ్యక్తిని కూడా మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంతోష్ మహా రెస్టారెంటు వద్ద రోడ్డు దాటుతుండగా మంచిర్యాల నుంచి బెల్లంపల్లికి వెళ్తున్న శేఖర్ ద్విచక్రవాహనంతో ఢీకొట్టడంతో సంతోష్ తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందినట్లు ఎస్ఐ తెలిపారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

దండేపల్లి, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): దండేపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన ఇప్ప రాజవ్వ(48) అనే మహిళ చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందింది. రాజవ్వ ఈనెల 17న బాత్‌రూంలో కాలుజారీ పడడంతో తలకుబలమైన గాయమైంది. కుటుంబ సభ్యులు కరీంనగర్‌కు తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందినట్లు ఎస్సై ఉదయ్‌కిరణ్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

రావి చెట్టుకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు



మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

కోటపల్లి, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఆలుగామ గ్రామంలోని బస్టాండ్ ఆవరణలోని వందల యేళ్ల నాటి రావి చెట్టుకు శనివారం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. గమనించిన మాజీ సర్పంచు కుమ్మరి సంతోష్ వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించగా సిబ్బంది మంటలను ఆర్పివేశారు. ఫైర్ సిబ్బంది మాట్లాడుతూ ఎక్కడైనా అగ్ని ప్రమాదం జరిగితే ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించాల న్నారు. ఫైర్ సిబ్బంది సంపత్,కుమారస్వామి, రమేష్, శ్రీనివాస్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం అందజేత

కాసిపేట, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : చిరుతపులి దాడిలో మృతిచెందిన ఆవు యాజమాని తిర్యాణికి చెందిన కుర్సెంగ పాలకుడుకు రూ. 10 వేల నష్టపరిహారం చెక్కును శనివారం మంచిర్యాల ఎఫ్‌డీవో సర్వేశ్వర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 19న తిర్యాణి మండలం రోంపెల్లి సెక్షన్ పరిధిలోని దేవాపూర్ రేంజ్ పరిధిలో చిరుతపులి దాడిలో ఆవు మృతిచెందిందన్నారు. పులులు, ఇతర వన్య ప్రాణులకు ఎవరు హాని తలపెట్టవద్దని తెలిపారు.

పోలీస్‌స్టేషన్ తనిఖీ చేసిన ఏసీపీ



రికార్డులు పరిశీలిస్తున్న ఏసీపీ రవికుమార్

నెన్నెల, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ నెన్నెల పోలీస్ స్టేషన్‌ను శనివారం తనిఖీ చేశారు. రికార్డులు, పెండింగ్ ట్రయల్ ఫైళ్లను పరిశీలించారు. సిబ్బంది వివరాలు, స్థానికంగా ఎక్కువగా నమోదవుతున్న కేసులు, రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్ల వివరాలను ఎస్సై ప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు. మావోయిస్టుల ప్రభావం, వారి కుటుంబ సభ్యుల స్థితిగతులు, సానుభూతిపరుల గూర్చి ఆరా తీశారు. పోలీసుస్టేషన్‌కు ఫిర్యాదు చేసేందుకు వచ్చే వారితో మర్యాదపూర్వకంగా మెదలాలని సూచించారు. ప్రతి దరఖాస్తును వెంటనే ఆన్‌లైన్ చేయాలన్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలుద్దీన్ పాల్గొన్నారు.

నష్టపరిహారం పెంచుతూ ఉత్తర్వులు

జన్నారం, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : కవ్వాల టైగర్ జోన్‌లో వన్య ప్రాణుల ద్వారా నష్టపోయిన వారికి నష్టపరిహారం పెంచుతూ శనివారం సీసీసీఎఫ్ నుంచి ఉత్తర్వులు వెలువడినట్లు ఎఫ్ఆర్‌వో సుష్మారావు తెలిపారు. గతంలో వన్య ప్రాణుల బారిన పడి మృతిచెందిన వారికి రూ. 5 లక్షల నష్టపరిహారం అటవీ శాఖ నుంచి అందేదని, ఇప్పుడు రూ. 10 లక్షలకు పెంచినట్లు తెలిపారు. తీవ్ర గాయాలకు రూ. 10 ఉండగా లక్ష రూపాయలకు పెంచినట్లు తెలిపారు. పూర్తిస్థాయిలో లేవలేని వారికి గతంలో రూ. 75 వేలు ఉండగా రూ. లక్ష నుంచి రూ. 3 లక్షలకు పెంచినట్లు తెలిపారు. పశువులు మృతిచెందితే మార్కెట్ విలువ ఆధారంగా రూ. 50 వేల వరకు ఇవ్వనున్నట్లు తెలిపారు. వన్య ప్రాణుల వల్ల పంట నష్టపోతే ఎకరానికి గతంలో రూ. 6 వేలు ఉండగా రూ. 7,500లకు పెంచినట్లు తెలిపారు. హార్టికల్చర్ నష్టపోతే నష్టాన్ని అంచనా వేసి రూ. 50 వేల వరకు పెంచినట్లు తెలిపారు. సంబంధిత శాఖల ఆధారిత నివేదికల ప్రకారం చెల్లింపు ఉంటుందని తెలిపారు.

పాఠశాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

● అదనపు కలెక్టర్ దీపక్ తివారి

రెబ్బెన, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): పాఠశాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ దీపక్‌తివారి అన్నారు. శనివారం రెబ్బెన మండలం గోలేటి గ్రామంలోని ఆశ్రమపాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. నూతన మెనూ వెంటనే అమలు చేయాలన్నారు. విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలన్నారు. పదిలో వందశాతం వచ్చేట్టు కృషి చేయాలన్నారు. ఆశ్రమ పాఠశాలలో మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని వచ్చిన ఆరోపణలపై అదనపు కలెక్టర్ వార్డెన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం గోలేటి గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.



సమస్యలను అడిగి తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

పండుగలు సమష్టిగా జరుపుకోవడం సంతోషకరం

కలెక్టరేట్, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రతీ పండగను ప్రజలందరూ సమిష్టిగా జరపుకోవడం సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ కుమార్‌దీపక్ అన్నారు. క్రిస్మస్ వేడుకల్లో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్‌లోని ఓ ఫక్షన్‌హాల్‌లో జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని కేక్ కట్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కుల, మత బేధాలు లేకుండా ప్రతీ పండగను అందరూ కలిసి జరుపుకోవడం సంతోషమని చెప్పారు. దసరా, దీపావళి, సంక్రాంతి, రంజాన్, క్రిస్మస్ వంటి ప్రతీ పండగను ప్రజలు ఆనందంగా ఉండేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, తహసీల్దార్ రఫతుల్లా తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

పకడ్బందీగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే

మందమర్రిటౌన్, డిసెంబర్ 21(ఆంధ్రజ్యోతి) : ఇందిరమ్మ ఇళ్లసర్వే పట్టణంలో ముమ్మరంగా కొనసాగుతోంది. శనివారం స్థానిక 8వవార్డులో సర్వేనిర్వహించారు. మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ పేర్లు నమోదు చేసుకున్నారు. వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా మున్సిపల్ అధికారులు మాట్లాడుతూ దారిద్రరేఖకు దిగువన ఉన్న వారికి మాత్రమే ఇందిరమ్మ గృహాలకు అర్హులవుతారని చెప్పారు. ప్రభుత్వం చెప్పిన విధంగా వివరాలు నమోదు చేసుకుంటున్నా మని, ఎవరికి ఎలాంటి అనుమానాలు ఉన్నా మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించా లన్నారు. వారి వెంట నాయకులు గుడ్ల రమేష్, సంగి సంతోష్, మహంత్ అర్జున్ కుమార్, యాకుబ్ తదితరులు ఉన్నారు.

తాండూర్: రాజీవ్‌నగర్, తాండూర్‌లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను శనివారం ఎంపీడీవో శ్రీనివాస్ పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

పీఆర్టీయూ సభ్యత్వానికి మూకుమ్మడి రాజీనామా

జైనూర్, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ పీఆర్టీయూ సభ్యత్వానికి జైనూరు, సిర్పూర్(యు), లింగాపూర్ మండలాల ఉపాధ్యాయులు శనివారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. సంఘంలో సరైన ప్రాతినిధ్యం లేనందున రాజీనామా చేస్తున్నట్లు ఉపాధ్యాయులు ప్రకటించారు.

హాస్టళ్లలో మెనూ పాటించాలి

కెరమెరి, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): హాస్టళ్లలో మెనూ పాటించాలని తహసీల్దార్ దత్తు ప్రసాద్‌రావు అన్నారు. శనివారం ఆయన అనార్‌పెల్లి ఆశ్రమోన్నత పాఠశాలను తనిఖీచేసి భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం స్టోర్‌రూంను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. అలాగే సుర్ధాపూర్ గ్రామంలోని ఎంపీపీ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.

ఆదివాసీ గిరిజనులు మనోధైర్యంతో ఉండాలి

లింగాపూర్, డిసెంబర్ 21 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీలు మనోధైర్యంతో ఉండాలని లింగా పూర్ ఎస్సై గంగారామ్ అన్నారు. శనివారం మండలంలోని చోర్‌పల్లి గ్రామంలో ఆదివాసీ నిరుపేద గిరిజకులను ఆదివాసీ మిత్ర సహ కారంతో దుపట్లు పంపిణీ చేశారు. గ్రామా ల్లోకి అపరిచిత వ్యక్తులు ఎవరైనా వస్తే వెంటనే తమకు సమాచారాన్ని అందించా లన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

జైనూర్, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జండాగూడ రాంనాగర్‌కు చెందిన పవార్ భీంరావ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో బాధిత కుటుంబ సభ్యులను శనివారం ప్రజాగాయకుడు కోయరాణి ప్రొడక్షన్ సంస్థ నిర్మాత మేస్రాం మేఘరాజ్, షేక్‌వాసీం శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి కుమారుడు తెలంగాణ గిరిజన జానపద గాయకుడు పవార్ మోహన్ నాయక్‌కు ధైర్యం కల్పించారు. అదేవిధంగా భీంరావ్ నాయక్ మృతిపట్ల వారు ప్రగాఢ సంతాపం వెలిబుచ్చారు.

ఆర్య వైశ్య సంఘం జిల్లా సంయుక్త కార్యదర్శిగా పవన్‌కుమార్

జైనూర్, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఆర్యవైశ్య సంఘం జిల్లా కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం జిల్లా సయుక్త కార్యదర్శిగా జైనూరు మండలానికి చచెందిన జన్నావార్ పవన్‌కుమార్ ఎన్నికల పట్ల మండలంలో సర్వత్ర హర్షం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా జైనూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుడిమెత విశ్వనాథ్, ఆదివాసీ నాయకులు పవన్ కుమార్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు మేస్రాం అంబాజీరావ్, ఆత్రం అనిల్, మండాడి లింగు, కనక సుదర్శన్, ఉయిక చందన్‌షావ్ తదితరులు పాల్గొన్నారు.



సింగరేణికి ఎనర్జియా అవార్డు ప్రదానం

శ్రీరాంపూర్, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): అత్యుత్తమ పర్యావరణహిత మైనింగ్, సోలార్ ఉత్పాదక సంస్థగా పనిచేస్తున్న సింగరేణికి జాతీయస్థాయి అవార్డు ఇచ్చారు. శుక్రవారం రాత్రి విశాఖపట్నంలో ఎనర్జియా అవార్డును కేంద్ర ఎలక్ట్రిసిటీ అథారిటీచైర్మన్ ఘన్‌శ్యామ్ ప్రసాద్ చేతులమీదుగా సింగరేణి డైరెక్టర్ (ఈఅండ్ఎం) డి సత్యనారాయణ, జీఎం(కో-ఆర్డినేషన్) ఎస్‌డీఎం సుభాని స్వీకరించారు. సదరుఅవార్డును సింగరేణి సీఎండీ బలరాంకు వారు అందించారు. జాతీయస్థాయిలో అవార్డు రావడం అభినందనీయమని ఆయన అన్నారు.

బొగ్గు రవాణాకు పూర్తి సహకారం..

సింగరేణికి చెందిన బొగ్గును రవాణా చేసేందుకు తాము పూర్తిస్థాయిలో సహకరిస్తామని దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయనను సింగరేణి సీఎండీ ఎన్ బలరాం రైల్ నిలయంలో కలిసి రానున్న రోజుల్లో థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో బొగ్గు డిమాండ్ పెరిగే అవకాశం ఉన్నం దున అందుకు తగినవిధంగా రోజుకు కనీసం 40రేకులను అందుబాటులో ఉంచాలని కోరారు. దీనికి రైల్వేజీఎం సానుకూలంగా స్పందించారు. సమావేశంలో జీఎం(మార్కెటింగ్) రవి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



అవార్డు అందుకుంటున్న సీఎండీ బలరాం

రక్షణతో కూడిన విధులు నిర్వహించాలి

● రక్షణ తనిఖీబృంద కన్వీనర్ ఎన్ దామోదర్‌రావు

రెబ్బెన, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): సింగరేణి ఉద్యోగులు, కార్మికులు రక్షణతో కూడిన విధులు నిర్వహించాలని రక్షణ తనిఖీ బృంద కన్వీనర్ ఎన్ దామోదర్ రావు అన్నారు. శనివారం ఆయా డిపార్టుమెంటు ప్రతినిధులతో ఏరియా వర్క్‌షాపు నిర్వహించారు. అనంతరం మాట్లాడారు. గతంలో గనుల్లో జరిగిన ప్రమాదాలు వాటిని అధిమించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకుడు ఎస్ తిరుపతి, ఎస్ వో టు రాజమల్లు, ఇంజనీర్ భీంరావు, డీజీఎం(వర్క్‌షాప్) కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

గోలేటిలో వెల్‌బేబీ షో

రెబ్బెన, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గోలేటిలోని డిస్పెనరీలో శనివారం వెల్‌బేబీ షో నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం శ్రీనివాస్ మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యంపట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. క్రమం తప్పకుండా వ్యాక్సినేషన్లు చేయించాలన్నారు. అలాగే పిల్లలకు సెల్ ఫోన్ దూరంగా ఉంచాలన్నారు. వెల్ బేబీషోలో ప్రతిభ కనబరిచిన ప్రతిభచూపిన చిన్నారులకు ఈనెల23న సాయంత్రం గోలేటి శ్రీ భీమన్న మైదానంలో నిర్వహించనున్న సింగరేణి డే వేడుకల్లో బహుమతులు ప్రధాన చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకుడు ఎస్ తిరుపతి, సేవాసమితి అధ్యక్షురాలు ఉమారాణి, డీవైసీఎంవో మధుకుమార్, మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి డేకు హాలిడే ప్రకటించండి

మందమర్రి టౌన్, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): ఈనెల23న సింగరేణి ఆవిర్భావం సందర్భంగా ఉద్యోగులకు వేతనంతో కూడిన హాలిడేగా ప్రకటించాలని హెచ్ఎంఎస్ ఉపాధ్యక్షుడు జె శ్రీనివాస్ అన్నారు. శనివారం మందమర్రి హెచ్ఎంఎస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సింగరేణిడేరోజు హాలిడే ఇవ్వకుంటే దానికి అర్థం లేదని తెలిపారు. ప్రభుత్వం దీనిపై స్పందించాలని ఆయన కోరారు. సమావేశంలో వెల్దిసుదర్శన్, శ్రీనివాస్‌రెడ్డి, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

సొంతింటి పథకం అమలు చేయాలి

శ్రీరాంపూర్, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): కార్మికుల చిరకాల డిమాండ్ అయిన సొంతింటిపథకం అమలుచేయాలని హెచ్ఎంఎస్ రాష్ట్రఅధ్యక్షుడు ఎండి రియాజ్‌అహ్మద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సింగరేణి సంస్థ 136వఆవిర్భావవేడుకలు జరుపుకునే సందర్భంగా సీఎండీ బలరాం ప్రకటన చేయాలన్నారు. అదేవిధంగా నిజాయతీగా కష్టపడి పనిచేసే కార్మికులకు మాత్రమే అవార్డులు ఇవ్వాలన్నారు.

ఉద్యోగులు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

శ్రీరాంపూర్, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): సింగరేణి ఉద్యోగులు తరచూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఏరియా జీఎం ఎల్‌వి సూర్యనారాయణ అన్నారు. వీటీసీలో శిక్షణ పొందుతున్న 45మంది ఉద్యోగులు శనివారం రక్తదానం చేశారు. ఆర్కే8 డిస్పెన్సరీలో జరిగిన రక్తదానం శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఉద్యోగి తమ ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలన్నారు. వీటీసీ శిక్షకుడు రాజ్ కుమార్ చాలాసార్లు రక్తదానంచేసి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎంఎన్ సత్యనారాయణ, ఏఐటీయూసీ బ్రాంచ్‌కార్యదర్శి బాజీసైదా, డిప్యూటీ సీఎంవో డాక్టర్ పి రమేష్‌బాబు, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సంస్థ అభివృద్ధికి ఉద్యోగులు సహకరించాలి..

ఉద్యోగులుసంస్థ అభివృద్ధికి సహకరించాలని ఏరియా జీఎం ఎల్‌వి సూర్యనారాయణ అన్నారు. శ్రీరాంపూర్ ఓసీపీ, ఆర్కే న్యూటెక్ గనులపై శనివారం మల్టి డిపార్ట్‌మెంటల్ సమావేశాలు జరుగగా, జీఎం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సంస్థకు సంబంధించిన ప్రతి విషయం ఉద్యోగులు తెలుసుకోవాలన్నారు. బొగ్గుఉత్పత్తిలో శ్రీరాంపూర్ ఓసీపీముందంజలో ఉందని, క్వారీలోని పరిస్థితులకు అనుగుణంగా పని చేయాలని సూచించారు.కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్‌కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా, ఎస్‌వోటు జీఎంఎస్‌సత్యనారాయణ, ఏజీఎం (ఫైనాన్స్) మురళీధర్, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ గృహాలను సందర్శించిన అధికారులు

మందమర్రి టౌన్, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): పట్టణంలో సింగరేణి ఉద్యోగులగృహాలను శనివారం అధికారులు సందర్శించారు. వారిగృహాల్లో పెంచుతున్న మొక్కలు, ఇంటిని అలంకరించుకున్న విధానాన్ని పరిశీలించారు. సింగరేణి ఆవిర్భావం సందర్భంగా ఈ గృహాలను సందర్శించి వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు వెంకటరెడ్డి, ఫారెస్టు అధికారి రమణారెడ్డి మాట్లాడుతూ ఉత్తమ గృహాల ఎంపికలో భాగంగానే తాము సందర్శించినట్లు తెలిపారు. ఎంపికైన వారికి జీఎం చేతుల మీదుగా బహుమతులు అందజేయనున్నట్లు వారు పేర్కొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

శ్రీరాంపూర్, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఐఎన్‌టీయూసీ బ్రాంచ్‌ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్‌రావు అన్నారు. ఎస్ఆర్‌పీ 3పిట్ కార్యదర్శిగా నూతనంగా ఎన్నికై రిక్కల గోపాల్‌రెడ్డి, సహాయకార్యదర్శులు వేణు, నరసింహారెడ్డి, పిట్‌కమిటీని గ్రూప్ ఏజెంట్, గని మేనేజర్లకు పరిచయం చేశారు. తమ నాయకత్వానికి అధికారులు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గరిగేస్వామి, భీమ్ రవి, మనోజ్, కిరణ్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

వేతనంతో కూడిన సెలవు ప్రకటించాలి

శ్రీరాంపూర్, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): సింగరేణి ఆవిర్భావ వేడుకల సందర్భంగా ఈనెల 23న ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. ఉత్సవాల్లో ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొనడానికి సెలవు ఇస్తే అనుకూలంగా ఉంటుందని యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు.


చెన్నూరులో స్లాబ్ పెచ్చులూడుతున్న భవనం


బెల్లంపల్లి బాలుర వసతి గృహంలో నిరుపయోగంగా ఆర్వో ప్లాంటు


కోటపల్లిలో శిథిలావస్థకు చేరిన కిచెన్ గది


మందమర్రిలో భోజనం చేస్తున్న విద్యార్థులు

సమస్యల లోగిళ్లు

వసతిగృహాల్లో అవస్థల వ్యథ

- బెడ్ షీట్లు అందక విద్యార్థుల అవస్థలు
- చలికి వణికిపోతున్నా పట్టించుకోని అధికారులు
- విరిగిన కిటికీలు, పగిలిన తలుపులు
- వానొస్తే గదుల్లోకి నీళ్లు
- బాత్‌రూంలకు తలుపులు లేక ఇబ్బందులు
- వసతి గృహాల్లో చన్నీటి స్నానాలే దిక్కు
- అద్దె భవనాల్లో అరకొర వసతులు




కిటికీలకు తలుపులు లేవు..


జైనూరు మండలం పోచంలొద్ది ఆశ్రమోన్నత పాఠశాలలో తలుపులు లేక పోవడంతో అమర్చిన రేకులు

జైనూర్: మండలంలోని పాట్నాపూర్, పానాపటార్, పోచంలొద్ది, మార్లావాయి, రాసిమెట్ట, గౌరి శాటిలైట్, జైనూర్ తదితర గ్రామాల్లో గిరిజన సంక్షేమ వసతి గృహాలున్నాయి. ఎప్పుడో నిర్మించిన కట్టెల తలుపులు ధ్వంసం కావడంతో రేకులను అమర్చారు. మరుగుదొడ్డి గదుల తలుపులు కింది భాగంలో ధ్వంసం అయ్యాయి. మూత్ర శాత్రలలో టైల్స్ ధ్వంసం అయ్యాయి.

కాగజ్‌నగర్: పట్టణంలోని ఎస్టీ, ఎస్సీ, బీసీ హాస్టళ్లలో కిటికీలకు పూర్తిస్థాయిలో తలుపులు లేవు. చలికాలం కావటంతో విద్యార్థులు చలికి అవస్థలు పడుతున్నారు. స్థానిక ఎస్టీ ఆశ్రమోన్నత పాఠశాలలో సోలార్ హీటర్ చెడిపోయింది. సోలార్ ల్యాంప్‌లు పనిచేయటం లేదు. విద్యార్థులు వేడినీటిని కట్టెలపొయ్యి మీద పెట్టుకొని ఆ నీళ్లతో స్నానం చేస్తున్నారు. మెను పాటించటం లేదు.


టాయిలెట్‌లో ధ్వంసమైన టైల్స్

రెబ్బెన: మండలం గోలేటి ఆశ్రమపాఠశాలలో సోలార్ వాటర్ ప్లాంటు పని చేయటం లేదు. చన్నీళ్లతోనే స్నానం చేస్తున్నారు. రెండు, మూడు తరగతి గదులకు కిటికీలు లేవు. ఇప్పటివరకు విద్యార్థులకు యూనిఫాం, దుప్పట్లు అందలేదు.

కౌటాల: కౌటాలలో మూడు వసతిగృహాలుండగా మొగడ్‌ధగడ్ ఆశ్రమ పాఠశాలలో సోలార్ హీటర్లు పని చేయటం లేదు. బీసీ బాలుర వసతిగృహంలో రగ్గులు పంపిణీ కాలేదు. అలాగే కేజీబీవీలో కూడా రగ్గులు అందాల్సి ఉంది.

సిర్పూరు(టి): మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతిగృహం అద్దె భవనంలో కొనసాగుతోంది. మిగితా అన్ని వసతులున్నప్పటికీ సోలార్ హీటర్లు పనిచేయటం లేదు. దీంతో విద్యార్థులు చన్నీళ్ల స్నానం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎస్సీ బాలుర వసతిగృహంలో సోలార్ గీజర్ మంజూరై రెండేళ్ల గడుస్తున్నా అధికారులు నిర్మాణం చేపట్టక మూలన పడేశారు.

కెరమెరి: మండలంలోని మోడి గ్రామంలో బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల, కేజీబీవీ సంక్షేమ హాస్టలున్నాయి. అందులో విద్యార్థులకు సంవత్సరానికి రెండు జతల బ్లాంకెట్లు, రగ్గులు ఇవ్వాల్సి ఉండగా ఇప్పటికీ ఇవ్వలేదు. రాంజీగూడ, హట్టీ, బాబెఝరి, జోడేఘాట్, అనార్‌పెల్లి గ్రామాల్లో ఆశ్రమోన్నత పాఠశాలలున్నాయి. గతంలో హస్టల్‌లకు ఇచ్చిన సోలార్ వాటర్ హీటర్‌లు పనిచేయడంలేదు. దీంతో విద్యార్థులు చన్నీటి స్నానాలు చేస్తున్నారు. మోడి, రాంజీగూడ హాస్టలలో ఒకేగదిలో క్లాస్‌రూం, డార్మెటరీ ఉండటంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

కనీస వసతులు కరువు

బెజ్జూరు: బెజ్జూరు, సోమిని, సలుగుపల్లి, కుంటలమానేపల్లి గ్రామాల్లో ఆశ్రమ పాఠశాలలున్నాయి. అయితే వీటిలో కనీస సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్రఅవస్థలు పడుతున్నారు. విద్యార్థులకు స్నానపు గదులు, మూత్రశాలలు లేక ఆరుబయటకు వెళ్తున్నారు. స్నానాలు సైతం బావివద్ద చేస్తున్నారు. మరుగుదొడ్లు పూర్తిగా పైప్‌లైన్ జాం కావడంతో వాడలేని స్థితిలో ఉంది. నూతనంగా మంజూరైన మరుగుదొడ్లు, స్నానపు గదులు నిర్మాణంలో ఉన్నాయి. మినరల్ వాటర్‌ప్లాంట్, సోలార్ వాటర్ హీటర్లు పని చేయడం లేదు. సోలార్ వాటర్ హీటర్లు ఎక్కడా పనిచేయడం లేదు. ఇప్పటికీ పాఠశాలలకు రగ్గులు పంపిణీ చేయలేదు.

సిర్పూర్(యు): మండలంలోని ఆయా వసతి గృహాల విద్యార్థులకు ప్రభుత్వపరంగా బ్లాంకెట్లు పంపిణీ చేయక పోవడంతో వారు చలికి వణికిపోతున్నారు. నూతన మెనూ ప్రకారం భోజనం అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేజీబీవీలో శుద్ధజలం అందని దుస్థితి నెలకొందని విద్యార్థులు వాపోతున్నారు. వాటర్‌హీటర్లు పని చేయడం లేదు.

చింతలమానేపల్లి: మండలంలోని కేతిని బాలుర ఆశ్రమపాఠశాల, బాబాపూర్ లోని బాలికల ఆశ్రమపాఠశాల, ఎస్సీ వసతీగృహం విద్యార్థులు చన్నీటి స్నానాలు చేస్తున్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన గీజర్లు పనిచేయడం లేదు. కొత్తమెనూ ప్రారంభించినా అందడం లేదు. ఆయా పాఠశాలల్లో పూర్తిస్థాయిలో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ కాలేదు.

పెంచికలపేట : మండలంలో రెండు గిరిజన ఆశ్రమపాఠశాలలు, ఒక కేజీబీవీ పాఠశాలలో గీజర్లు పని చేయక విద్యార్థులు చన్నీటి స్నానాలు చేస్తున్నారు. సరిపడా బాత్‌రూంలు లేక ఆరుబయటే స్నానాలు చేస్తున్నారు.

తాండూర్ : తాండూర్ మండలంలో కేజీ బీవీ, ఎంజేపీ హాస్టళ్లు ఉన్నాయి. కేజీబీవీలో అన్ని వసతులు ఉన్నాయి. తాగునీటి కోసం ఆర్వో ప్లాంటు కూడా ఉంది. . స్నానాలు చేయడానికి వేడి నీటి సౌకర్యం ఉంది.

హాజీపూర్: మండలంలోని గురుకుల పాఠశాలల్లోని విద్యార్థులు సమస్య లతో సతమతమవుతున్నారు. ముల్కల్లలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 450, గుడిపేటలోని జ్యోతిబాఫూలే పాఠశాలలో 350 మంది విద్యార్థులు ఉన్నారు. విద్యార్థులకు వేడి నీటి సౌకర్యం లేదు. చల్లని నీటితోనే విద్యార్థులు స్నానాలు చేస్తూ ఇబ్బందులు పడుతున్నారు. మంచినీటి కోసం ఆర్వో ప్లాంటు లేక బోరు నీటినే తాగుతున్నారు. ఈ ఏడాది విద్యార్థులకు దుప్పట్లు అందలేదు. దీంతో చలికి ఇబ్బందులు పడుతున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు బోజనం అందిస్తున్నారు. విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు, బాత్రూమ్‌లు ఉన్నాయి. పాఠశాలల్లోని కిటికిలు, తలుపులు బాగానే ఉన్నాయి.

కన్నెపల్లి: కన్నెపల్లి మండల కేంద్రంలో కస్తూర్బా విద్యాలయం ఉంది. పాఠశాలలో 197 మంది విద్యార్థి నులు ఉన్నారు. ఆర్‌వో ప్లాంటు లేదు సాధారణ నీటినే తాగుతున్నారు. పాఠశాల చుట్టూ ప్రహరీ లేకపోవడంతో విద్యార్థినులు రాత్రి వేళల్లో భయాందోళనకు గురవుతున్నారు.

భీమారం : భీమారం మండల కేంద్రంలోని వసతి గృహాల్లో సమస్యలతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. మండలంలో ఆశ్రమ పాఠశాల, ఇంటి గ్రేటెడ్ వసతి గృహం, కస్తూర్బా బాలికల విద్యాలయం ఉన్నాయి. ఆశ్రమ పాటశాల, ఇంటిగ్రేటెడ్ వసతి గృహంలో దాదాపు 300 మంది విద్యార్థులు ఉన్నారు. చలికాలాన్ని దృష్టిలో ఉంచుకుని బెడ్‌షీట్లు, రగ్గులు, స్వెట్టర్లు ఇప్పటికి అందించ లేదు. సోలార్ వాటర్ హీటర్ చెడిపోవడంతో చల్లని నీటితో స్నానం చేస్తున్నారు. సరిపడా మరుగుదొడ్లు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

నెన్నెల: మండల కేంద్రంలోని విద్యార్థులకు స్నానాలకు వేడి నీళ్ల అందించేందుకు ఏర్పాటు చేసిన సోలార్ వాటర్ హీటర్‌కు మరమ్మతులు చేపట్టక పోవడంతో అలంకారం ప్రాయంగా ఉంది. ఎస్సీ హాస్టల్‌లో 80 మంది విద్యార్థులు ఉన్నారు. దీంతో ప్రతి రోజు ఉదయం విద్యార్థులు చలినీటితో స్నా నం చేసి గజగజ వణుకుతూనే చదువు కొనసాగిస్తున్నారు. మరుగుదొడ్లకు అమర్చిన ఇనుప తలుపులు తుప్పుపట్టి శిథిలావస్థకు చేరాయి.

పగిలిన కిటికీలు..

దండేపల్లి, (ఆంధ్రజ్యోతి): దండేపల్లిలో ఎస్సీ వసతి గృహభవనం స్లాబ్ పెచ్చులు ఉడుతున్నాయి. విద్యారుథ్తలు బస చేసే గదికి కిటికీలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దండేపల్లి ఎస్సీ బాలుర వసతి గృహంలో 25 మంది, బీసీ వసతి గృహంలో 15 మంది, కస్తూరా బాలికల విద్యాలయంలో 180 మంది విద్యార్థులు ఉన్నారు. మండలంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాలో సోలార్ వాటర్ హీటర్ పని చేయక పోవడంతో విద్యార్థులు చన్నీటి స్నానాలు చేస్తే అవస్థలు పడుతున్నారు. సుమారు 30ఏళ్ల పైగా అద్దె భవనంలో కొనసాగుతోంది.







చలికి గజ గజ

కాసిపేట, (ఆంధ్రజ్యోతి) : కాసిపేట మండలంలో మూడు గిరిజన ఆశ్రమ పాఠశాలలతో పాటు ఒక కేజీబీవీ, ఒక మోడల్ హాస్టల్ ఉంది. దేవాపూర్ బాలికల గిరిజన ఆశ్రమపాఠశాల ఉండగా, రేగులగూడెం, మల్కేపల్లిలో గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలు ఉన్నాయి. మండల కేంద్రంలో కేజీబీవీ,మోడల్ హాస్టల్ ఉంది. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నప్పటికీ కాస్మోటిక్స్, దుప్పట్లు ఇంత వరకు రాలేదు. చలి ఎక్కువగా ఉండడంతో విద్యార్థులు గజ గజ వణుకుతున్నారు. మోడల్ హాస్టల్‌లో హాస్టల్ వార్డెన్,ఏఎన్ఎం ఉద్యోగాలకు రాజీనామా చేయడంతో రాత్రి పూట విద్యార్థులు భయపడుతున్నారు. దేవాపూర్, మేల్కపల్లి ఆశ్రమ పాఠశాలల్లో సోలార్ హీటర్ చెడిపోవడంతో చల్లని నీటితో స్నానం చేస్తూ ఇబ్బందులు పడుతున్నారు.

కింద కూర్చునే భోజనం


కింద కూర్చొని భోజనం చేస్తున్న విద్యార్థినులు

మందమర్రి టౌన్, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని కస్తూర్బాగాంధీ వసతి గృహంలో డైనింగ్‌హాల్ లేక విద్యార్థినులు కింద కూర్చునే భోజనం చేస్తున్నారు. ఈ వసతిగృహాలో 289 మంది విద్యార్థులు ఉన్నారు. ఇందులోని విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారని చెబుతున్నారు. పట్టణంలోని రెండో జోన్ లో గల ఎస్సీ బాలుర వసతి గృహంలో 66 మంది విద్యార్థులు ఉన్నారు. వీరికి కొన్ని గదుల్లో ఐరన్ బెడ్స్ ఏర్పాటు చేశారు. పాత బస్టాండ్‌లోని విద్యానగర్‌లో బీసీ బాలికల వసతి గృహంలో 90 మంది విద్యార్థులు ఉన్నారు. వీరికి మెనూ ప్రకారం భోజనాలు అందజేయడంతో పాటు బట్టలు, నోట్ బుక్స్ దుప్పట్లు ఇస్తున్నారు. కాగా ఈ విసతి గృహాల్లోనూ డైనింగ్ హాల్ లేక పోవడంతో విద్యార్థులు తమ గదుల్లోనే భోజనం చేయాల్సి వస్తోంది.


బాలుర వసతి గృహంలో నేలపైన నిద్రిస్తున్న విద్యార్థులు

మందమర్రిరూరల్: మండలంలోని ఆదర్శ పాఠశాలలోని విద్యార్థులకు దుప్పట్లు అందక పోవడంతో చలి తీవ్రతకు అవస్థలు పడుతున్నారు. విద్యార్థులకు డైనింగ్ హాల్ లేక పోవడంతో కింద కూర్చునే భోజనం చేస్తున్నారు.

తాగునీటికి ఇబ్బందులు..

నస్పూర్: నస్పూర్ కస్తూర్బాగాంధీ బాలికల విద్యాల యంలో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ ఆరు నుంచి ఇంటర్ వరకు 271 మంది విద్యార్థులు చదువుతున్నారు. విద్యార్థులకు మంచినీటి సౌక ర్యార్థం తాగడానికి మినరల్ వాటర్ బయటి నుంచి తెప్పిస్తు న్నారు. ఇతర అవసరాలకు బోర్‌వెల్, మిషన్ భగీరథ ద్వారా వినియోగిస్తున్నారు. మంచినీటి ఆర్‌వో ప్లాటు లేదు. వేడి నీటి సౌకర్యం ఉంది. విద్యార్థులకు అనుగుణంగా 22 గదు లున్నాయి. 33 బాత్ రూమ్స్ స్నానాల గదులున్నాయి. ఇటీవల 271 మంది విద్యార్థినులకు దుప్పట్లను పంపిణీ చేశారు.

శిథిలావస్థలో ఎస్సీ హాస్టల్


చెన్నూరు : పట్టణంలోని ఎస్సీ బాలుర వసతి గృహం శిథిలావస్థకు చేరుకుంది. ంతో విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. హాస్టల్ గదులకు డోర్లు, కిటీకీలు లేకపోవడంతో విద్యార్థులు చలితో ఇబ్బందులు పడుతున్నారు. హాస్టల్ భవనం పెచ్చులూడుతుంది మినరల్ వాటర్ ప్లాంటు మంజూరైనా అధికారుల అలసత్వం వల్ల నిరుపయోగంగా ఉంది. మెను ప్రకారం భోజనం పెట్టడం లేదని హాస్టల్ విద్యార్థులు వాపోయారు.

చెడిపోయిన సోలార్ వాటర్ హీటర్.. చలికి.. దుప్పట్లు లేక ఇబ్బందులు..

వేమనపల్లి: వేమనపల్లి గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన దుప్పట్లు రాకపోవడంతో చలికి వణుకుతున్నారు. హాస్టల్‌కు కిటీకీలు సక్రమంగా లేకపోవడంతో చలికి ఇబ్బందులు పడుతున్నారు. ఈ హాస్టల్‌లో 4 నుంచి 10వ తరగతి వరకు మొత్తం 224 మంది విద్యార్థులు ఉన్నారు. మూత్రశాలలు, మరుగుదొడ్లు లేవు. సోలార్ వాటర్ హీటర్ చెడిపోవడంతో ఆరుబయట పంపుల వద్ద చల్లని నీటితో స్నానం చేస్తూ ఇబ్బందులు పడుతున్నారు. ఆర్‌వోఆర్ ప్లాంటు చెడిపోవడంతో సాధారణ నీటిని తాగుతున్నారు.




బెల్లంపల్లి బాలుర వసతిగృహంలో బయటపడి ఇనుప చువ్వలు


దండేపల్లి ఎస్సీ బాలుర హాస్టల్‌లో విరిగిన కిటికీ








కాగజ్‌నగర్ ఆశ్రమోన్నత పాఠశాలలో తలుపులు లేని కిటికీలు, నెన్నెలలో శిథిలావస్థకు చేరిన మరుగుదొడ్డి తలుపు, కోటపల్లిలో పగిలిపోయిన తలుపు, మరుగుదొడ్ల దుస్థితి

పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ

గర్మిళ్ల, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : జాతీయ ఆరోగ్య మిషన్‌లో ఖాళీగా ఉన్న మూడు ఎంఎల్‌హెచ్‌పీ పోస్టుల భర్తీ చేయడానికి సోమవారం వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నామని డీఎంహెచ్‌వో హరీష్‌రాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో సోమవారం 2 గంటలకు అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని సూచించారు.

వరి విత్తనాలు పంపిణీ

మందమర్రిరూరల్, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : అందుగులపేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద శనివారం జాతీయ ఆహార భద్రత మిషన్ పథకం ద్వారా అందుగులపేట, మందమర్రి, వెంకటాపూర్ గ్రామాల రైతులకు సబ్సిడీపై వరి విత్తనాలను వ్యవసాయ శాఖ చెన్నూరు ఏడీఏ బానోత్ ప్రసాద్ పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా యాసంగి పంటకు అనువైన జేజీఎల్ 24423 వరి రకాన్ని 50 శాతం సబ్సిడీపై అందించడం జరుగుతుందన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో కిరణ్మయి, ఏఈవోలు తిరుపతి, రైతులు హన్మంతరెడ్డి, శ్రీనివాస్, రాజేష్ పాల్గొన్నారు.

పారిశుధ్యం నిర్వహణపై డీఎంహెచ్‌వో ఆగ్రహం

బెల్లంపల్లి, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ ఇలాగేనా... ఆసుపత్రికి వచ్చే రోగులకు కొత్త వ్యాధులు అంటగట్టేలా అపరిశుభ్ర వాతావరణం ఉందంటూ జిల్లా వైద్యశాఖ అధికారి హరీష్‌రాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం సందర్శించారు. ఆ రోగ్య కేంద్రంలో గదులన్నీ అపరిశుభ్రంగా ఉండడంతో మూడు రోజుల్లో ఆసుపత్రిని మొత్తం శుభ్రం చేయాలన్నారు. శాఖపరమైన చర్యలు తీసుకుం టామన్నారు. టీకాలు నిల్వ చేసే గదిలో ఐఎల్ ఆర్‌డీ ఫ్రీజర్‌ను సరిగ్గా ఉంచు కోవాలని, క్రమ పద్దతిలో అమర్చు కోవాలని ఆదేశించారు. మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. రోగుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా మెరుగైన వైద్యం అందించాలని, సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు సుచరిత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


వైద్యులకు సూచనలు ఇస్తున్న డీఎంహెచ్‌వో హరీష్‌రాజ్

ధాన్యం లోడు వాహనాలకు అనుమతి

జన్నారం, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : కవ్వాల టైగర్ జోన్‌లోని జన్నారం కోర్ ఏరియా అటవీ ప్రాంతంలోకి రైతులు అభ్యర్థన మేరకు సీసీఎఫ్, జిల్లా కలెక్టర్ వాహనాలకు అనుమతులు ఇస్తూ ఉత్తర్వులు ఇచ్చినట్లు ఎఫ్‌ఆర్‌వో సుష్మారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ధాన్యం లోడు వాహ నాలకు వర్తిస్తుందని తెలిపారు.

నేడు కాకా వర్ధంతి

మందమర్రి టౌన్, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): దివంగత మాజీ మంత్రి జి వెంకటస్వామి వర్ధంతిని ఆదివారం నిర్వహించనున్నారు. హైదరాబాద్‌లో కుమారులు వినోద్, వివేక్ ఏర్పాట్లు చేస్తున్నారు.

రేపు పూలాజీబాబా ధ్యాన కేంద్ర వార్షికోత్సవం

వాంకిడి, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని కోమటిగుడ గ్రామంలో ఈనెల23న ధ్యానకేంద్ర వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మెంగాజీ, వెంకటీ తెలిపారు. ఆదివారం రోజున ధ్వజారోహన, రాత్రి భజన కార్యక్రమాలు నిర్వహిస్తామని సోమవారం రోజున పల్లకిసేవ, నూతన ధ్యాన కేంద్రం భవన ప్రారంభోతవ్సం ఉంటుందన్నారు. కార్యక్రమానికి మండలంలోని పూలాజీబాబా భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

ముగిసిన ఉమ్మడిజిల్లా హ్యాండ్‌బాల్ పోటీలు


ఎంపికైన క్రీడాకారులతో అధికారులు

ఆసిఫాబాద్‌రూరల్, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గిరిజన క్రీడాపాఠశాలలో ఉమ్మడి ఆదిలాబాద్‌జిల్లా హ్యాండ్‌బాల్ జూనియర్ బాలబాలికల జట్టు ఎంపికపోటీలను డీవైఎస్‌వో రమాదేవి, హ్యాండ్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి కనపర్తి రమేష్, జిల్లా గిరిజన క్రీడలఅధికారి మీనారెడ్డి ప్రారంభించారు. ఈపోటీల్లో ఉమ్మడి జిల్లానుంచి 200మందిక్రీడాకారులు పాల్గొన్నారు. బాలికల విభాగంలో కుమరంభీం ఆసిఫాబాద్ ప్రథమ, రెండవస్థానంలో ఆదిలాబాద్, బాలురవిభాగంలో ప్రథమ మంచిర్యాల, రెండోస్థానంలో ఆసిఫాబాద్ నిలిచాయి. ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాలురు 16మంది, బాలికలు 16మందిని ఎంపిక చేసినట్లు వారు పేర్కొన్నారు. ఆదివారం నుంచి ఈనెల26వరకు స్థానిక క్రీడాపాఠశాలలో కోచింగ్ క్యాంపు నిర్వహించి ఈనెల27నుంచి 29వరకు వరంగల్ జిల్లా హనుమకొండలో జరిగే రాష్ట్రస్థాయి సీఎంకప్ పోటీల్లో పాల్గొంటారని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏసీఎంవో ఉద్ధవ్, జీసీడీవో శకుంతల, ఎస్‌జీఎఫ్ మాజీకార్యదర్శి సాంబశివరావు, కోచ్‌లు అరవింద్, సాగర్, తిరుమల్, రవి, రాకేష్, సాయి, కళ్యాణ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షా వ్యాఖ్యలు క్షమించరానివి

ఆసిఫాబాద్, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి):అంబేద్కర్‌పై కేంద్రహోం మంత్రి అమిత్‌షా చేసినవ్యాఖ్యలు క్షమించరానివని డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్‌రావు అన్నారు. ఏఐసీసీ పిలుపు మేరకు పట్టణంలోని అంబేద్కర్‌చౌక్‌లో అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్‌లో హోం మంత్రిచేసిన వ్యాఖ్యలు వెనక్కుతీసుకొని దేశప్రజలందరికీ పార్లమెంట్ సాక్షిగా క్షమాపణ చెప్పాలన్నారు. కేంద్రమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్‌చేశారు. అంబేద్కర్‌ను అవమానించినందుకు క్షమాపణ చెప్పకుంటే దేశవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు బాలేష్‌గౌడ్, చరణ్, మల్లేష్, అబ్దుల్లా, ఆసిఫ్, దత్తు, మహేష్‌గౌడ్, గోపాల్ నాయక్, రఫీక్,అసద్,శివప్రసాద్, బాబురావుతదితరులు పాల్గొన్నారు.

సంత్ శ్రీ సంతాజీ జగన్నాడే మహరాజ్ వర్ధంతి


విగ్రహానికి నివాళులర్పిస్తున్న తెలికుల సంఘం నాయకులు

ఆసిఫాబాద్‌రూరల్, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): సంత్‌శ్రీ సంతాజీ జగన్నాడే మహరాజ్ వర్ధంతిని శనివారం మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. దస్నాపూర్ వెళ్లెమార్గంలోగల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హీవ్రే సందీప్, సంఘం నాయకులు తపాసే శ్రీనివాస్, అకాష్, షెండె మురళీకృష్ణ, సంతోష్‌పోచన్న, దశరథ్, లక్ష్మణ్, పెంటూ, శంకర్,గణేష్ పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్‌కు భూమిపూజ


భూమిపూజ చేస్తున్న అరిగెల నాగేశ్వర్‌రావు

ఆసిఫాబాద్‌రూరల్, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని సాలేగూడ గ్రామంలో బోయవాల్మీకి కమ్యూనిటీ హాలుకు శనివారం మాజీజడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావు, మాజీఎంపీపీ మల్లిఖార్జున్ యాదవ్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ.5లక్షల నిధులతో నిర్మాణం చేపట్టామన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మనీష్, భీంరావు, గంగారాం, మాజీ సర్పంచ్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగుల మహార్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులు

ఆసిఫాబాద్‌రూరల్, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ కలెక్టరేట్‌ఎదుట సమగ్రశిక్ష ఉద్యోగులు చేపడుతున్న దీక్షలు శనివారం నాటికి 12వరోజుకు చేరుకున్నాయి. దీక్షలో భాగంగా ఎస్ఎస్ఏఉద్యోగులు జిల్లాకేంద్రంలో మహార్యాలీని నిర్వహించారు. గుస్సాడీ వేషధారణలో డోలుడప్పు వాయిద్యాలతో మహిళ ఉద్యోగులు పసుపురంగు చీరలతో బోనాలు ఎత్తుకొని ఈర్యాలీ చేపట్టారు. ఈ మహార్యాలీ దీక్షశిబిరం నుంచి ఏఆర్ హెడ్‌క్వార్టర్, వివేకానందచౌక్, అంబేద్కర్‌చౌక్‌కు చేరుకొని మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ఏ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రవిందర్ మాట్లాడుతూ సీఎం గత సంవత్సరం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. లేనిపక్షంలో నిరవధిక నిరాహార దీక్షలు చేయడానికి కూడా వెనుకాడమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఏ ఉద్యోగులు శృతిక, తుకారాం, మోహన్, సంతోష్, అనూప్ తదితరులు పాల్గొన్నారు.



ఆసిఫాబాద్ ఎస్టీ వసతి గృహం బయటనే భోజనం చేస్తున్న విద్యార్థులు


ఆసిఫాబాద్ ఎస్సీ వసతి గృహంలో నేలపైనే నిద్రిస్తున్న విద్యార్థులు

సమస్యలకు నిలయంగా సంక్షేమ హాస్టళ్లు

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన కామన్ మెనూ క్షేత్ర స్థాయిలో చాలా పాఠశాలల్లో అమలు కావడంలేదు. నేటికీ అధికారులు పాత మెనూ ప్రకారమే విద్యార్థులకు భోజనం అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని గురుకులాలు, సంక్షేమ వసతిగృహాల స్థితిగతులపై 'ఆంధ్రజ్యోతి' శుక్రవారం రాత్రి హాస్టల్ విజిట్ చేపట్టింది. ఈ విజిట్‌లో విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు, స్థితిగతులు వెలుగులోకి వచ్చాయి.

- చలికి వణుకుతున్న విద్యార్థులు
- రగ్గులు లేక ఇబ్బందులు • నేలపైనే పడక
- చెడిపోయిన సోలార్ వాటర్ హీటర్లు
- విద్యార్థుల చన్నీటి స్నానాలు

ఆసిఫాబాద్, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాలకు చెందిన పేదవిద్యార్థులు ఉన్నతంగా చదువు కోవడానికి వీలుగా ప్రభుత్వం సంక్షేమ వసతిగృహాలు, గురుకులాలు ఏర్పాటు చేసింది. గురుకులాల్లో, వసతిగృహాల్లో వసతులు కొరవడంతో విద్యార్థులు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. చలికాలం కావడంతో చలికి గజగజలాడుతు న్నారు. సరిపడా దుప్పట్లు, రగ్గులు లేకపోవడం చన్నీటితోనే స్నానాలు చేయడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. గురు కులాల్లో సరిపడా బెడ్స్ ఉన్నప్పటికీ వసతిగృహాల్లో మాత్రం విద్యార్థులు నేలపైనే పడుకోవాల్సిన పరిస్థితులు న్నాయి. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ గురుకులాలు,వసతిగృహాల్లో విద్యార్థులు చలికి వణికిపోతున్నారు గురుకులాలు, వసతి గృహాలు సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నాయి.

● జిల్లాలోని గురుకుల పాఠశాలలు..

జిల్లావ్యాప్తంగా ఐదు గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలు, ఐదు సాంఘికసంక్షేమ గురుకుల పాఠశాలలు, నాలుగు మహత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలు, మూడు మైనార్టీ గురుకులాలు, ఒక అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల, 15 కస్తూర్బా గాంధీ పాఠశాలలు, రెండు ఆదర్శ పాఠశాలలు, 44 గిరిజనఆశ్రమ, ఆశ్రమోన్నత, ఉన్నతపాఠశాలలు, ఎస్సీబీసీ సంక్షేమశాఖల కింద 22వసతిగృహాలు కొనసాగుతున్నాయి. ఇందులో సుమారు 12వేల పైచిలుకు విద్యార్థులు వసతి గృహాల్లో ఉంటూ


జైనూరు:పానాపటార్ ఆశ్రమ పాఠశాలలో పనిచేయని వాటర్‌హీటర్

విద్యనభ్యసిస్తున్నారు. ప్రభుత్వ వసతి గృహాల్లో నిర్వహణపరమైన లోపాల కారణంగా భవనాల కిటికీలు, వెంటిలేటర్లు దెబ్బతినడమో, పగిలిపోవడమో జర గడం వల్ల మరమ్మతులు లేక బయటి నుంచి వచ్చే ఈదురు గాలులతో విద్యార్థులంతా ఒకరినొకరు హత్తుకుని ముద్దుకుని పడుకునే పరిస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వం ప్రతి యేటా విద్యార్థులకు చలినుంచి రక్షణ పొందేందుకు దుప్పట్లు, రగ్గులు పంపిణీ చేయాల్సి ఉండగా ఈ ఏడాది ఇంతవరకు కొన్ని వసతిగృహాల్లో పంపిణీ చేయలేదు. దీంతో ఇంటినుంచి తెచ్చుకున్న దుప్పట్లతోనే విద్యార్థులు కాలం వెళ్లదీస్తున్నారు. వసతిగృహాల్లో ఆర్‌వోఆర్ ప్లాంట్లు పని చేయకపోవడంతో విద్యార్థులు చన్నీటి స్నానాలను చేస్తున్నారు. వసతిగృహాల్లో సరిపడా బాత్‌రూంలు, మరుగుదొడ్లు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన కామన్ మెనూ క్షేత్రస్థాయిలో అమలు కావడంలేదు. నేటికీ అధికారులు పాతమెనూ ప్రకారమే విద్యార్థులకు భోజనం అందిస్తున్నారు.

● ఒంటికి,రెంటికి తిప్పలు..

ఆసిఫాబాద్‌రూరల్: ఆసిఫాబాద్ మండలంలోని గురుకులాలు, వసతిగృహాల్లో సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు, బాత్‌రూంలు లేక ఒంటికి రెంటికి ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు తలెత్తుతున్నాయి. సోలార్ హీటర్లు పనిచేయక పోవడంతో చన్నీటితోనే స్నానాలు చేయాల్సిన పరిస్థితి ఉంది. కొంతమంది విద్యార్థులకు రగ్గులు, దుప్పట్లు, స్వెట్టర్లు పంపిణీ చేయకపోవడంతో చలికి వణికిపోతున్నారు. జిల్లా కేంద్రంతో పాటు మండలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ శాఖల కింద 12 ఉన్నాయి. గురుకులాల్లో వసతులు కాస్తా మెరుగ్గా ఉన్నప్పటికీ వసతిగృహాల్లో మాత్రం సమస్యలు రాజ్యమేలుతున్నాయి. కిటికీలు, తలుపులు లేకపోవడంతో విద్యార్థులు ఈదురు గాలులతో చలికి ఇబ్బందులు పడుతున్నారు.

వసతిగృహ విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేకదృష్టి సారించాలి

● కలెక్టర్ వెంకటేష్ దోత్రే

వాంకిడి, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాల్లో విద్యార్థుల ఆర్యోగంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ వెంకటేష్‌దోత్రే అన్నారు. శనివారం మండలకేంద్రంలో గల సాంఘిక సంక్షేమ బాలురవసతి గృహం, వెనెకబడిన తరగతుల బాలుర వసతిగృహాలను ఆకస్మికంగా సందర్శించి వంటగదులు, విద్యార్థులు నిద్రించే గదులను పరిశీలించారు. ఈ సందర్భంగామాట్లాడుతూ విద్యార్థులకు నూతన మోనూ ప్రకారం పోషకవిలువలు కలిగినఆహారాన్ని అందించాలన్నారు. సకాలంలో తాజాకూరగాయలు, నాణ్యతగల నిత్యావసర సరకులను వినియోగించాలన్నారు. కాలం చెల్లిన సామగ్రిని వినియోగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలను సందర్శించి విద్యార్థుల మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని సూచించారు. విద్యార్థులకు అదనంగా 10 మూత్రశాలలు, శౌచాలయాలు నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రియాజ్‌అలి, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, వసతిగృహ సంక్షేమ అధికారులు, పాఠశాల హెచ్‌ఎం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


వాంకిడి పాఠశాలలో వంటతీరును పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటేస్ దోత్రే

ఎందరు తనిఖీ చేసినా.. అదే నిర్లక్ష్యం

- హాస్టల్ విద్యార్థులకు ఉడకని కిచిడి
- ఆకలితో అలమటించి కారంతో భోజనం చేసిన విద్యార్థులు
- సంఘటనపై సబ్‌కలెక్టర్ విచారణ


అన్నంలో కారం కలుపుకుని తింటున్న విద్యార్థులు

కాగజ్‌నగర్, డిసెంబరు 21(ఆంధ్ర జ్యోతి): ప్రభుత్వ హాస్టళ్లలో అధికారులు నిర్లక్ష్యం వీడటం లేదు. కాగజ్‌నగర్ పట్టణంలోని ఎస్టీ ఆశ్రమోన్నతహాస్టల్‌లో శనివారం మెనూప్రకారం కిచిడిపెట్టారు. కిచిడీ ఉడకలేదని తాము తినలేమని విద్యార్థులు నిరసనకు దిగారు. ఈ విషయం బయటికి పొక్కటంతో విషయాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేశారు. ఉడకని కిచిడీని హాస్టల్ ప్రాంగణంలోనే పడేశారు. అరగంటవ్యవధిలో మళ్లీ అన్నం వండారు. పప్పు ఉడకటం ఆలస్యమవుతుండటంతో అప్పటికే ఆకలితో ఉన్న విద్యార్థులు కారం, నూనె కలుపుకొని తిన్నారు. ఏటీడబ్ల్యూవో(అసిస్టెంట్‌ట్రైబల్‌వెల్ఫేర్‌ఆఫీసర్) ఖమర్, వార్డెన్‌రాణి అక్కడేఉండగా విద్యార్థులు టేబుల్‌పై అన్నంలో కారం వేసుకొని తినడం విశేషం.

సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు..

విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు దాసరి నరేందర్ తదితరులు ఎస్టీ ఆశ్రమోన్నత పాఠశాల చేరుకున్నారు. ఘటనపై ఆరా తీశారు. విద్యార్థులు కారంతో అన్నం తినటాన్ని చూసి సబ్‌కలెక్టర్ శ్రద్ధాశుక్లాకు సమాచారం అందించారు. అరగంటలోనే ఆమెహాస్టల్‌కు చేరుకొని అక్కడే ఉన్న ఏటీడబ్ల్యూవో ఖమర్, వార్డెన్‌రాణిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. కిచిడి ఎందుకు చేయలేకపోయారు..? విద్యార్థులు ఆకలితోఉంటే కారం,నూనెతో తినడమేమిటని ప్రశ్నించారు. ఈసంఘటనపై వివరణ ఇవ్వాలని ఆదేశించారు.

నేడు మధ్యప్రదేశ్ ఆదివాసీల బృందం రాక

సిర్పూర్(యు), డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): మధ్యప్రదేశ్ రాష్ట్రం కోయతుర్ గోండ్వానా గోండ్ మహాసభ సంఘం రాష్ట్ర ప్రతినిధులతోపాటు ఆదివాసీ అధికారుల బృందం ఆదివారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పర్యటనకు వస్తున్నట్లు కుమరం భీం మనవడు కుమరం సోనేరావు, రాజ్‌గోండ్ సేవాసమితి జిల్లా అధ్యక్షుడు మడావి శ్రీనివాస్,గోండి ధర్మకోయ పూన్నేం రాష్ట్ర అధ్యక్ష ప్రధానకార్యదర్శి ఆర్క మానిక్‌రావు, ఆత్రం ఆనంద్‌రావు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గల ఆదివాసీల పుణ్య క్షేత్రాలు,చరిత్రక స్థలాలు సందర్శిస్తారన్నారు. ఆదివాసీల ఆరాధ్య దైవం జంగు పుణ్యక్షేత్రం, కేస్లాపూర్ నాగోబా ఆలయం, పద్మల్‌పూరి కాకో ఆలయం, జోడేఘాట్‌లోని కుమరం భీం మ్యూజియంతోపాటు మహారాష్ట్ర చంద్రపూర్ జిల్లా కేంద్రంలో గల ఆదివాసీల పుణ్య క్షేత్రం మహంకాళి మాతను దర్శిస్తారన్నారు. అదే విధంగా వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తారన్నారు.

సిబ్బంది నిర్లక్ష్యంతోనే విద్యార్థిని మృతి

- మృతి సమాచారం కూడా ఇవ్వలేదని కుటుంబ సభ్యుల ఆందోళన
- పోలీసులు, ఆందోళనకారుల మధ్య తోపులాట


కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ శ్రద్ధాశుక్లా

బెజ్జూరు, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని అందుగులగూడ గ్రామానికి చెందిన డీఎడ్ విద్యార్థిని తొర్రెం వెంకటలక్ష్మి(19) శుక్రవారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జన్కాపూర్ బీసీ పోస్ట్‌మెట్రిక్ వసతిగృహంలో అనారోగ్యంతో మృతిచెందింది. అయితే వసతిగృహం అధికారుల నిర్లక్ష్యం కారణంగానే మృతిచెందిందని శనివారం అందుగులగూడ గ్రామంలో కుటుంబసభ్యులు ఆందోళన చేశారు. వారికి బీఆర్ఎస్ నాయకులు మద్దతు పలికారు. విద్యార్థిని కుటుంబసభ్యులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు ఎలాంటి స్పష్టత ఇవ్వకపోవడంతో ఆందోళనకు దిగారు. కుటుంబాన్ని ఆదుకొని, నష్టపరిహారంతోపాటు ప్రభుత్వ ఉద్యోగం, డబుల్ బెడ్ రూం ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెండు గంటల పాటు ఆందోళన చేశారు. కౌటాల సీఐ ముత్యం రమేష్, ఎస్సైలు ప్రవీణ్‌కుమార్, నరేష్, మధుకర్ రంగప్రవేశం చేసి ఆందోళనకారులను చెదరగొట్టే ప్రయత్నం చేసినా సద్దుమణగలేదు. సబ్ కలెక్టర్ వచ్చి న్యాయం చేయాలని లేకపోతే విద్యార్థి మృతదేహంతో ఆసిఫాబాద్‌కు వెళ్లి ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ క్రమంలో మృతదేహాన్ని తీసుకెళ్లే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. దీంతో బీఆర్ఎస్ నాయకులు రాంప్రసాద్, సారయ్యను పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ క్రమంలో ఆందోళనకారులు పోలీసులు డౌన్‌డౌన్, పోలీసుల జులుం నశించాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం బీఆర్ఎస్ తాలుకా నాయకుడు లెండుగురె శ్యాంరావు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

కుటుంబానికి న్యాయం చేస్తాం: సబ్‌కలెక్టర్..

మృతిచెందిన విద్యార్థిని కుటుంబాన్ని కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్ల పరామర్శించారు. అధికారుల నిర్లక్ష్యంతోనే తమ కూతురు మృతి చెందిందని తల్లి ఆనంద సబ్‌కలెక్టర్ వద్ద గోడును వెల్లబోసుకుంది. తమ కుటుంబానికి న్యాయం చేయాలని కోరింది. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్.. జిల్లా కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చి న్యాయం చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. విద్యార్థి మృతిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి కమిటీ ఏర్పాటు చేసి న్యాయం చేస్తామన్నారు. ఆమెవెంట తహసీల్దార్ భూమేశ్వర్, ఆసిఫాబాద్ ఇన్‌చార్జీ తహసీల్దార్ పోశన్న, డీటీ బీమ్లా నాయక్ ఆర్ఐ సంతోష్ ఉన్నారు.

న్యూస్ బాక్స్

బీసీ కాలేజీ హాస్టల్‌వార్డెన్ సస్పెన్షన్

ఆసిఫాబాద్, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): విధినిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆసిఫాబాద్ పట్టణంలోని బీసీ కాలేజీ హాస్టల్‌వార్డెన్ నిఖత్ తరన్నుం శనివారం కలెక్టర్ వెంకటేష్‌దోత్రే సస్పెన్షన్ చేసినట్లు జిల్లాబీసీ సంక్షేమాధికారి సజీవన్ తెలిపారు. కాలేజీ హాస్టల్‌లో ఉంటూ స్థానిక శ్రీనిధి డీఎడ్‌కళాశాల విద్యార్థిని వెంకటలక్ష్మి అనారోగ్యం కారణంగా జిల్లాఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందింది. ఈకారణంగా విధినిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు వార్డెన్‌ను సస్పెండు చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీచేశారని పేర్కొన్నారు.

గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలి

బెజ్జూరు, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): బెజ్జూరు గ్రామపంచాయతీ పరిధిలోని నాగుల్వాయి గ్రామాన్ని గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని శనివారం కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లకు గ్రామస్థులు వినతిపత్రాన్ని అందజేశారు. చిన్న పంచాయతీలతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఆదిశగా చర్యలు తీసుకొని పంచాయతీగా ఏర్పాటు చేయాలని విన్నవించారు. వినతిపత్రం అందజేసిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాచకొండ శ్రీవర్ధన్, మాజీ ఉపసర్పంచ్ నికాడి బాబురావు, నందయ్య, తిరుపతి, శంకర్ ఉన్నారు.

పత్తి కొనుగోళ్లు నిలిపివేత

జైనూర్, డిసెంబరు21 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని సీసీఐలో పత్తి కొనుగోళ్లను నిలిపివేసినట్లు మార్కెట్ కార్యదర్శి ఇర్ఫాన్ అహ్మద్ శనివారం తెలిపారు. ఈనెల 22వరకు పత్తి కొనుగోలు చేయమని రైతులు గమనించాలని ఆయన కోరారు.

రాళ్లపేటలో ఆకట్టుకున్న బాలమేళ

రెబ్బెన, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాళ్లపేట గ్రామంలో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాలమేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంగన్వాడీ కేంద్రాలకు చెందిన పిల్లలు ఆయాపాఠశాలలో నేర్చుకున్న అంశాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా సీడీపీవోసాదియారుక్సానా మాట్లాడుతూ అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ కళావతి, అంగన్వాడీటీచర్లుసునీత, సింధూర, ఇందిరా, ప్రభావతి పాల్గొన్నారు.

1నుంచి జగదంబాదేవి జాతర

లింగాపూర్, డిసెంబరు21 (ఆంధ్రజ్యోతి): జనవరి1నుంచి జగదంబాదేవి జాతర ప్రారంభం అవుతుందని లింగాపూర్ గ్రామ నాయక్ కిరన్‌నాయక్, కారోబార్ శివలాల్‌లు అన్నారు. శనివారం మండలకేంద్రంలో జగదంబాదేవి జాతరపోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో గనపత్‌నాయక్, రమేష్, హసిరాం, బావురావు, మాపురావ్, హిమిమహరాజ్, దేవిత్ పాల్గొన్నారు.